
సాంస్కృతిక వేషధారణలో ఉన్న చిన్నారులతో కూన


మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్


తండాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎస్.మల్లారెడ్డి


ఫాక్స్‌సాగర్ వద్ద జరిగిన ఛట్ పూజలో పాల్గొన్న జాతీయ నాయకుడు మురళీధర్‌రావు, కూన శ్రీశైలంగౌడ్

అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి
రూ.10లక్షల ఆరోగ్య బీమా

కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్


రమణారెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కూన శ్రీశైలంగౌడ్


శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరుతున్న మహిళలు


నిజాంపేటలో భారీ ర్యాలీగా వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్

దుండిగల్: బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని, అవినీతిలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌ను మించి పోయిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ కరోనా కాలంలో ఉచితంగా వ్యాక్సిన్లు అందించి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల ప్రాణాలను రక్షించిందన్నారు. అవినీతి కావాలంటే బీఆర్ఎస్‌కు, అభివృద్ధి కావాలంటే బీజేపీకి ఓటేయాలని కోరారు. గతంలో తన హయాంలో చేసిన అభివృద్ధే తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని, భారీ మెజార్టీతో తనను ప్రజలు గెలిపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌టిపి నాయకుడు రమణారెడ్డి, వివిధ పార్టీల నేతలు నాగన్న, నరేన్, నరేందర్, కార్తిక్, కిరణ్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో సుమారు 500 మంది బీజేపీలో చేరారు. వారికి శ్రీశైలంగౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ కుత్బుల్లాపూర్‌లో ఎగిరేది బీజేపీ జెండా నేనని ఆ పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. దుండిగల్ తాండాలో బీజేపీ ఎన్నికల పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. తాండాలో ఇంటింటికి తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, కౌన్సిలర్ రాము గౌడ్, గిరిజన మోర్చ నాయకులు వెంకటేశ్ నాయక్, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

◆ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ విజయాన్ని ఆకాంక్షిస్తు ఆ పార్టీ నేతలు ప్రగతి నగర్ నుంచి మిథులా నగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అభివృద్ధి కోసం కూన శ్రీశైలంగౌడ్ వెంటే మేమంటూ నినాదాలు చేస్తు హోరెత్తించారు. కార్యక్రమంలో వేలాది సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ చింతల్ డివిజన్ ఎస్ఎల్‌బి నగర్‌కు చెందిన మహిళలు, యువకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. వారికి శ్రీశైలంగౌడ్ సోదరుడు, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ హెచ్ఎంటిలోని పోచమ్మ ఆలయం వద్ద భాగ్యనగర్ కొప్పుల వెలమ, శెట్టి బలిజ కులస్తుల ఆధ్వర్యంలో వేర్వేరుగా కార్తీక మాస వనభోజన మహోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ హజరయ్యారు. ఆయనను కులసంఘాల నేతలు ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమాల్లో ఆయా కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనం.. పండుగ వాతావరణం


శెట్టిబలిజ సంక్షేమ సంఘం వనభోజన కార్యక్రమంలో సంఘం నేతలు

చింతల్: చింతల్ డివిజన్ హెచ్ఎంటీకాలనీలో ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. కార్తీక మాసం పురస్కరించుకుని హెచ్ఎంటీకాలనీలోని పలు ప్రాంతాలలో కార్తీక మాస వనభోజనాలను నిర్వహించారు. హెచ్ఎంటీ కాలనీలోని వేంకటేశ్వరకాలనీలోని హరిహర మండపంలో శెట్టిబలిజ కులస్తుల వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్, బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్, కేఎం ప్రతాప్‌లు హాజరై శెట్టి బలిజ కులస్తులకు అండగా ఉంటామన్నారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో తమకే మద్దకు తెలపాలని కోరారు. వనభోజనాల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.

◆ అనంతరం చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో హెచ్ఎంటీ కాలనీలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కండిబోయిన శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు దొంగ సంహచలం, గుబ్బల వీరం శెట్టి, ప్రధాన కార్యదర్శి పిచ్చెట్టి సత్యానారాయణ, ట్రెజరర్ కట్టా సత్యనారాయణ మూర్తి, అడ్వైజర్ చిట్టూరి సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్లు మట్టమర్తి రామదాసు, వాసంశెట్టి విద్యాసాగర్, సంఘం నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా నల్లపోచమ్మ దేవాలయ ప్రాంగణంలో భాగ్యనగర్ కొప్పుల వెలమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు.

కుత్బుల్లాపూర్ గౌడ సంఘం నూతన కార్యవర్గం


వేణుగోపల స్వామి దేవాలయంలోజరిగిన కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు

చింతల్: కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కుత్బుల్లాపూర్‌లోని వేణుగోపాలస్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా కూన రాజకుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా మద్దెల గోమేష్‌గౌడ్, నల్ల ప్రసాద్ గౌడ్, బాసుపల్లి వ్యాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కూన శ్రీనివాస్ గౌడ్, బాసుపల్లి సందీప్ గౌడ్, అడ్వైజర్లుగా నల్ల లింగం గౌడ్, కూన శ్రీనివాసులు గౌడ్, కూన సుధాకర్ గౌడ్, మద్దెల జయరాజు గౌడ్, లీగల్ అడ్వైజర్‌గా నల్ల చంద్రశేఖర్‌గౌడ్, ట్రెజరర్‌గా కూన ఆంజనేయులు గౌడ్లతో పాటు సంయుక్త కార్యనిర్వాక సభ్యులను, ఇతర కార్యవర్గ మెంబర్లను ఎన్నుకున్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

సుభాష్‌నగర్: దేశ కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన వీర వనిత దివంగత ప్రధాని ఇందిరా గాంధీ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలను కుత్బుల్లాపూర్ బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సాంటిరెడ్డి చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటరీ ఇంచార్జ్ దీపఅనిల్ , మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరా గాంధీ హయాంలోనే మహిళలు అన్ని రంగాల్లో రాణించారన్నారు. ఇందిరమ్మ రాజ్యం సాధించే దిశగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.


ఇందిరాగాంధీ చిత్రపటంతో ర్యాలీగా వస్తున్న కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్: దూలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అధికారులు తెలిపారు. ఇండస్ట్రియల్ ఏరియా, హనుమాన్ వే బ్రిడ్జి, చౌదరి వే బ్రిడ్జి, అయ్యప్ప కాలనీ టెంపుల్ రోడ్డు, దూలపల్లి గ్రామం, అశోకా అలా మైసన్, సెయింట్ మార్టిన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, స్టీల్ సిటీ ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30 వరకు..

వెంకటేశ్వరకాలనీ, వికాస స్టెర్లింగ్, రాజధాని దాబా, అపర్ణ ఫామ్ గ్రోవ్, దేవేందర్ కాలనీ ప్రాంతాల్లో ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

22 నుంచి అన్న సమారాధన

చింతల్: అయ్యప్పస్వాముల దీక్ష ప్రారంభమైన నేపథ్యంలో నవంబర్ 22 నుంచివచ్చే ఏడాది జనవరి 3వ తేదీ వరకు భగత్‌సింగ్‌నగర్ ధర్మశాస్త్ర సేవాసమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ధర్మశాస్త్ర సేవాసమితి అధ్యక్షుడు భూనేటి రవీందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అయ్యప్పస్వామి దీక్ష చేపట్టిన ప్రతి అయ్యప్ప ఇక్కడ సమారాధనలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సమాప్రాధన కార్యక్రమం చింతల్ డివిజన్ భగత్‌సింగ్ నగర్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం, హరిహర క్షేత్రంలో ఈ వసతిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 26న అయ్యప్ప పడిపూజ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9059663440, 9949236133 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మహిళా కవి సమ్మేళనం

నిజాంపేట్:జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్‌లో ఆదివారం జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. మహిళా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి ఘాటా మనోహర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కవయిత్రి లక్ష్మి పుస్తకం 'మన తెలుగు'గ్రాంథాన్ని, అరుణకుమారి 'అరుణారుణా కిరణాలు'పుస్తకం ఆవిష్కరించారు.


బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో ప్రజలతో కెహెచ్ఆర్

ఒక్కసారి అవకాశం ఇవ్వండి
అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా..

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి


జీడిమెట్లలో సాటిలైట్ టౌన్‌షిప్‌లో హన్మంత్‌రెడ్డి ప్రచారం


ప్రాగాటూల్స్ కాలనీలో స్థానిక సమస్యలు తెలుసుకుంటూ...

నిజాంపేట్: ఒక్క సారి సేవ చేసేందుకు తనకు అవకాశం ఇవ్వాలని.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రజలను కోరుతున్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... తెలంగాణలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేదలకు మేలు చేసే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనన్నారు.

◆ కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలాను ,పార్కులను కాపాడి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజలను అనేక రకాల ప్రలోభాలకు గురి చేసే అవకాశం సైతం ఉందన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమ కోసం కృషి చేసేది లేదన్నారు. అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

◆ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తీర్చేందుకు తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. ఎలాంటి సమస్యలైన పరిష్కారించేందుకు ప్రజలతో ఉంటానని అన్నారు. బీఆర్ఎస్ పాలన చూశారు. నియోజకవర్గంలో ఎలాంటి పరిస్థితి ఉందో మీకు అన్ని తెలుసన్నారు. ప్రజాలకు అంకిత భావంతో సేవ చేయాలనుకున్న తనకు ఒక్కసారి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేయడం కనిపించింది. ఎన్నికల సమయంలో అనేక పార్టీలు వివిధ రకాల మాటలు చెబుతారన్నారు. అలాంటి వాటిని నమ్మి మరో సారి మోసపోవద్దని కోరారు.

◆ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని కూలాలకు, మతాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. ఎక్కడికి వెళ్లిన ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని పేర్కొన్నారు. తనకు నమ్మి ఓటు వేసిన వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొలన్ హన్మంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

◆ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ నాయకుడు కొలను శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం హోరెత్తుస్తున్నారు. ఆదివారం 14వ డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించి పాదయాత్ర చేపట్టారు. స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా పలు పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. అదే విధంగా 31, 32, 33 డివిజన్లలో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరం చేశారు.

◆ ఈ సందర్భంగా కొలను శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా నెలకొని ఉన్న నీటి సమస్య, రోడ్ల సమస్య, కాలుష్యాం, ట్రాఫిక్ సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం చూపించే విధంగా తాము చర్యలు తీసుకుంటామన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ నుంచి భారీ మెజారిటీ రావడం ఖాయమన్నారు.


ఎస్‌సీఎల్ కాలనీలో ప్రజలతో..


నిజాంపేట్ కార్పొరేషన్‌లో శ్రీనివాస్‌రెడ్డి ప్రచారం


కొలను శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు


నిజాంపేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వివేకానంద్


ఎన్టీఆర్‌నగర్‌లో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వివేకానంద్

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్: మత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీ, వారంటీ లేనీ గ్యారంటీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీలకు కుత్బుల్లాపూర్‌లో నూకలు చెల్లాయని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు దాదాపు 50 మంది వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వినోద్, శ్రీను, మణికంఠ, సత్తిపండు, కార్తీక్, నవీన్, హేమంత్, వంశీ, వెంకటేష్, తేజ, నరేష్ తదితరులు పార్టీలో చేరగా పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జి దూదిమెట్ల సోమేష్ యాదవ్, కౌన్సిలర్లు సన్న రవి యాదవ్, శిరీష ప్రవీణ్ రావు పాల్గొన్నారు.

◆ గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కూసంపూడి రాజేష్ ఆధ్వర్యంలో 50 మంది ఎమ్మెల్యే కెపి వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రామకృష్ణ, ఎం. శ్రీను, కొండేపూడి సుబ్రహ్మణ్యం, వై.సాంబశివరావు, తాతారావు, గణపతి రావు పార్టీలో చేరగా కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ ప్రెసిడెంట్ విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, రషీద్ భాయ్, ఎం. ఎస్. వాసు, సింగారం మల్లేష్, ప్రధాన కార్యదర్శి నవాబ్, చందు, ఉపేందర్ రెడ్డి ఉన్నారు.

◆ గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో ఇబ్రహీంఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు చంద్రశేఖర్‌తో పాటు 600 మంది వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదే విధంగా వివేకానంద్‌కు మద్దతు ప్రకటిస్తు తీర్మానం చేశారు. కార్యక్రమంలో డి.శ్రీనివాస్, పుల్లారెడ్డి, రాజలింగం గౌడ్, ఖయ్యూం, కృష్ణగౌడ్, లక్ష్మణ్ శ్రీనివాస్, ప్రకాశ్‌గౌడ్ పాల్గొన్నారు.

◆ నిజాంపేటలోని 7, 26, 27, 28, 29, 31, 32, 33 డివిజన్లలో ఎమ్మెల్యే వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో రూ.కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని, మరోసారి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. పలు సంక్షేమ సంఘాలు వివేకానంద్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రణయ, రాఘవేంద్రరావు, జ్యోతి, బొర్ర దేవి, ఆవుల ప్రసన్న, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని త్రిపుర ల్యాండ్ మార్క్-3, ప్రణీత్ ప్రణవ్ మిడోస్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాలనీల అధ్యక్షులు కోదండరాం రెడ్డి, రామకృష్ణ, నేతలు ప్రదీప్ రెడ్డి, అక్రమ్ పాల్గొన్నారు.


చంద్రగిరినగర్‌లో ఎమ్మెల్యే వివేకానంద్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజలు


బౌరంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి


కొంపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో వివేకానంద్


వివేకానంద్‌కు ఏకగ్రీవ తీర్మానాన్ని అందజేస్తున్న వెంకటసాయి హోమ్స్ సంక్షేమ సంఘం సభ్యులు